
# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**మాజీ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్**

**కడ్తాల్, జనవరి 26, ప్రభాతవార్త:** కాలుష్య రహిత సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ అన్నారు. మండల కేంద్రంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి బావండ్లపల్లి ఆనంద్ మొక్కలు నాటారు. జోగు వీరయ్య, గంప శ్రీను, రామకృష్ణ, మంగళపల్లి నరసింహా, వేంకటయ్య, హరిచంద్ నాయక్, రమేష్, సేవ్య, పండు నాయక్, అంజీ, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ఇష్టమైన వారికే గణతంత్ర దినోత్సవ వేడుకల ఆహ్వానాలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 26) :** నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు సైతం ప్రభుత్వ నిబంధనలను విస్మరించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును షాద్‌నగర్ పట్టణ వాసులు తప్పు బడుతున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల అధికారులు ప్రస్తు ప్రజాప్రతినిధులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులకు, ఆయా పార్టీల ప్రముఖులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించే సంస్కృతి ఉంది. కానీ ఆ సంస్కృతిని విస్మరించి కనీస మర్యాదను కూడా ఇవ్వలేని స్థితికి పలు శాఖల అధికారులు దిగజారిపోయారు. పదేళ్ల పాటు ప్రజలు ఎన్నో సేవలు అందించిన ప్రజాప్రతినిధులను సైతం విస్మరించే స్థితికి చేరుకున్నారు. రాజకీయ నాయకులను మించి రాజకీయాలు చేస్తున్నారని పట్టణ ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయం, మార్కెట్ శాఖ నుంచి మినహా ఇతర ఏ ప్రభుత్వ శాఖల నుండి కనీస సమాచారం ఇవ్వకపోవడంపై బీఆర్ఎస్ నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల నుండి సమాచారం లేదని, అధికార పార్టీలో ఉంటేనే సమాచారం.



పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు ధృవ పత్రాలు పంపిణీ చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# పెండ్లిమడుగులో నాలుగు పథకాలు ప్రారంభం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 26, ప్రభాతవార్త: వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామంలో ఆదివారం ప్రజాపాలనలో భాగంగా 4 సంక్షేమ పథకాలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు తెలంగాణ ధనిక రాష్ట్రం, బడ్జెట్ చాలా ఎక్కువ ఇచ్చిన అన్ని హామీలను అన్ని అమలు చేయవచ్చు అని అనుకున్నాం, ప్రభుత్వం ఏర్పాటు చేశాక చూస్తే అన్ని అప్పులే ఉన్నాయి. గత ముఖ్యమంత్రి పదేళ్లలో 7 లక్షల కోట్లు అప్పులు చేసి, ప్రజల నెత్తిన అప్పుల కుంపటి పెట్టాడు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇయ్యలేని పరిస్థితి. ప్రభుత్వం మారిన తరువాత ఏది చేద్దామన్నా అప్పులే అడ్డుపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల 6,500 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమర్థుడు కాబట్టి బడ్జెట్ ఉన్నంతలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు చేస్తున్నారని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల వరకు రుణాలను మాఫీ చేశారని పేర్కొన్నారు. 6 గ్యారంటీలలో ఆదివారం మరో నాలుగు ప్రారంభిస్తున్నాంబరి తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నామని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో చెరువుల ఆధునీకరణకు నిధులు మంజూరు చేయిస్తున్నా ని, కోటిపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.120 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. తనకు సంపాదనపై ఆశ లేదని, శక్తి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తానని, ఎప్పుడు మీతోనే మీ కుటుంబ సభ్యునిగా ఉంటా ని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుదీర్,ఆర్టీఏ డైరెక్టర్ జాఫర్, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, కిషన్ నాయక్, చిగుళ్ళపల్లి రమేష్, నారాయణరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**



అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**కీసర, జనవరి26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం బోగారం పరిధిలోని అన్నపూర్ణ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రైతుబరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో ముందు వరుసలో ఉందన్నారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఉపేందర్‌రెడ్డి,తహశీల్దార్ అశోక్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి,మాజీ ఎంపిటిసిలు బెలిదే రమేష్‌గుప్తా,మచ్చాని జంగయ్య యాదవ్,ఏఎంసి డైరెక్టర్ బక్కని వేణు,నాయకులు నర్సింగ్‌రావు,శ్రీనివాస్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలన్నీ నిరంతర ప్రక్రియలలో భాగమే..



కార్యక్రమంలో మాట్లాడుతున్న ముదిరెడ్డి కోదండ రెడ్డి

**యాచారం, జనవరి 26, ప్రభాతవార్త** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని నిరంతర ప్రక్రియ వాటి గురించి ఎవరూ దిగులు చేంద వద్దు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రజా పాలన ఎంపీడీవో నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కోదండ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రజలకు సంక్షేమ పథకాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ నివృత్తి చేశారు. ప్రజా పాలనలో భాగంగా సంక్షేమ పథకాలు ప్రారంభోత్సవాన్ని తక్కలపల్లి గ్రామంలో కోదండ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా లేని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అయ్యప్ప, ఎంపీవో శ్రీలత, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొడవ కంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కంబాలపల్లి సంతోషం, మాజీ ఎంపీటీసీ గడల మాధవిమల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పరుస్తాం..

**-అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి**
**-గణంతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**వికారాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. 76 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశాన్ని నిలుపుకొనేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగ నిపుణులకు జిల్లా కలెక్టర్ జోహార్లు అర్పించారు. ప్రజాపాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయము, సమాన అవకాశాలు అందించాలనే మన ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2403 జిల్లా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింక్ ద్వారా 219.82 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను, మెప్మా ద్వారా 346 స్వయం సంఘాలకు 43.50 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను కలెక్టర్ అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు, ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫోటో నెం26వికెబిపి2: గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

## జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 26, ప్రభాతవార్త**

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగ అందరిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన పలువురు వివిధ శాఖల జిల్లా అధికారులకు, సిబ్బందికి ప్రశంసపత్రాలను కలెక్టర్ అందజేశారు. దీనిలో కలెక్టర్‌తో పాటు మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికగుప్త, విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించటానికి కృషి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కింద అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో పంట రుణమాఫీ కింద 4,371మంది రైతులకు 29కోట్ల 56లక్షల 77వేల 157రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. రైతుభరోసాను విడతల వారీగ అందిస్తున్నట్లు, రైతు భీమా కింద 127మందికి బాధిత రూతు కుటుంబాలకు 5లక్షల చొప్పున 6కోట్ల 35లక్షల రూపాయలు అందించినట్లు తెలిపారు. ఉద్యానవన పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జాతీయ మాంస పరిశోధన కేంద్రం వారి సహకారంతో జిల్లాలోని 50మంది షెడ్యూల్ తెగల మహిళా లబ్దిదారులకు స్వయం ఉపాధికై పెరటి కోళ్లను పంపిణీ చేయటం జరిగిందని కలెక్టర్ వివరించారు. మత్స్య అభివృద్ధి పథకం ద్వారా జిల్లాలోని 229చెరువులలో వందశాతం రాయితీపై 31లక్షల చేపపిల్లలను విడుదల చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 61గ్రామపంచాయతీలలో 28గ్రామపంచాయతీలను సమీప మున్సిపాల్టీల్లో విలీనం జరిగినట్లు, జిల్లాలో కొత్తగా మేడ్చల్ మండలంలో కొత్తగా ఘణపూర్‌ను గ్రామపంచాయతీగ చేశామన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా పలు రోడ్లు, భవనాలు నిర్మాణం పనులు చేసుకోవటం జరిగిందన్నారు. ప్రతి నెల 34కోట్ల 38లక్షల రూపాయలు వివిధ రకాల ఫింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 5మండలాల్లో 1075మంది వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు రెండు విడతలుగా అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం స్వంత స్థలాలు ఉన్న వారు 8వేల193మంది, స్థలం లేని వారు 73వేల39మంది ధరఖాస్తులు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో విద్యారంగం అభివృద్దికి గురుకుల పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించటానికి కృషి జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖ నుంచి గృహజ్యోతి కింద జిల్లాలోని 3లక్షల 74వేల 910మందికి నెలకు 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను వినియోగించుకుంటున్నారని అన్నారు. వైద్య రంగాన్ని మెరుగు పర్చటానికి వైద్య సేవలు విస్తరించి అభివృద్ది పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాను మరింత అభివృద్ది చేయటానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఉంటూ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమస్థానంలో నిలపటానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

**ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నాం**
**అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు**
**టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**నందిగామ జనవరి 26 ప్రభాత వార్త** మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథి టిపిసిసిచీఫ్ మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి ఆదివారం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఆయన చేసిన అప్పులను చెల్లిస్తూ తెలంగాణను అన్ని రంగాలలో ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారనన్నారు. కెసిఆర్ చేసిన ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుకు తమ ప్రభుత్వం ప్రతినెల వడ్డీ కడుతున్నామన్నారు. తమ అధినేత సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిమిషం జనం కోసం పనిచేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడమే తప్ప ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు టి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ అబ్జర్వర్ కుసుమ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ అబ్దుల్ ఫైయోమ్, డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఫయూమ్ కురేసి, మాజీ ఎమ్మెల్యేలు భీశ్వ కిష్టయ్య,చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, తాహసిల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఎం అంజన్ కుమార్ గౌడ్ ,సీతారాం, సుక్య నాయక్, క్రబు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



అప్పారెడ్డి గూడలో రేషన్ కార్డులు అందజేస్తున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



పదవీ విరమణ పొందిన పాలకవర్గంతో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, తదితరులు.


## మున్సిపల్ అభివృద్ధిలో పాకల వర్గం బాధ్యత వెలకట్టలేనిది

**- ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**
**- నేటితో ముగిసిన మున్సిపాల్ పాలక వర్గం పదవీకాలం**

**షాద్‌నగర్ రూరల్, జనవరి 26, (ప్రభాతవార్త) :** షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధిలో చైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్ల పాత్ర వెలకట్టలేనిదని గత ఐదు సంవత్సరాలుగా మున్సిపాల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పాలక వర్గం పదవీ కాలం ముగియడంతో ఆదివారం షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పాలక వర్గానికి సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమావేశానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గడిచిన ఐదేళ్లలో పట్టణ అభివృద్ధికి సుమారు 110 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేశారని ఇలాంటి పాలక వర్గం ఉండటం అభినందనీయమని అన్నారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి పట్టణ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు.అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు జడ్పిటిసి శ్రీలత, సత్యనారాయణ, పలు పార్టీ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా,అందె బాబాయ్యలు మున్సిపల్ పాలక వర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు బిఎస్ సుధీర్, అద్దు ఎజాజ్, దినేష్ సాగర్, శివా చారి, కాటా సుదీర్, గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




చేవెళ్ల క్యాంపు కార్యాలయంలో షాదిముభారక్ చెక్కులను అందజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, జనవరి 26, ప్రభాతవార్త** రాజ్యాంగ సూర్తి నేటి తరాలకు అదర్శమని, ప్రతి ఒక్కరు రాజ్యాంగంను గౌరవించాలని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య సూచించారు.ఆదివారం చేవెళ్ల క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం చేవెళ్ల మండలంకు మంజూరైన షాదిముభారక్ చెక్కులన అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ షాధిముబారక్‌లతో పేదల ప్రజలను ప్రభుత్వం అదుకుంటుందన్నారు.షాదిముబాకర్ పథకం కింద దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు రాకుంటే తమ కార్యాలయంలో సంప్రదించాలని, తక్షణమే చెక్కులను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్,చేవెళ్ల ఎమ్మార్వో క్రిష్ణా, చేవెళ్ల వ్యసాయ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ బి.రాములు,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్,పడాల ప్రభాకర్,పడాల రాములు, ఎర్ర మల్లేష్,మాసన్న గారి మాణిక్యరెడ్డి తదితరులు పాల్గోన్నారు

# అందరి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేశా..

**-రూ.119.81 కోట్లు మున్సిపాలిటీకి నిధులు రావడం గొప్ప విషయం**
**-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల**

**వికారాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** అందరి సహకారంతో 5 ఏండ్ల పాటు చైర్‌పర్సన్‌గా తన పదవీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించానని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల అన్నారు. మున్సిపల్ పాలక వర్గం పదవీ కాలం సోమవారంతో ముగియనుండటంతో ఆదివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ, 5 ఏండ్ల పాలనలో రూ.119.81 కోట్లు నిధులు మున్సిపల్ అభివృద్ధికి రావడం జరిగిందని తెలిపారు. కొన్ని అభివృద్ధి పనులు పూర్తి కాగా, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా ఆశించిన స్థాయిలో మున్సిపాలిటీని అభివృద్ధి చేయలేననే అసంతృప్తి ఉండేదని, గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేగా ప్రసాద్‌కుమార్ గెలుపొంది, అసెంబ్లీ స్పీకర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడంతో యేడాది కాలంలోనే అత్యధిక నిధులు మున్సిపాలిటీకి వచ్చేలా కృషి చేశారని అన్నారు. ఈ మధ్యనే రూ.80 కోట్ల నిధులు రావడంతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వికారాబాద్ మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో 21వ స్థానంలో ఉండేదని, 2023లో 7వ స్థానానికి తీసుకువచ్చేలా కృషి చేశామని అన్నారు. ఒకే రోజులో 4 వేల మొక్కలు నాటి ఇండియన్ ఎక్సలెన్స్ అవార్డును సైతం తీసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గృహిణిగా ఉన్న తనకు బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని చైర్‌పర్సన్ పదవీ కట్టబెట్టి, తనను రాజకీయంగా పరిచయం చేసిన బీఆర్ఎస్ అధినాయకులకు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు సైతం ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. చైర్‌పర్సన్ బాధ్యత ఇచ్చినప్పటికీ తన ఆత్మాభిమానానికి భంగం కలిగేలా కొందరు వ్యవహరించడం వల్లనే పార్టీ మారాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో యధావిధిగా రిజర్వేషన్ వస్తే చైర్‌పర్సన్ రేసులో ఉంటానని స్పష్టం చేశారు. చైర్‌పర్సన్‌గా తన భాద్యతలు సజావుగా నిర్వర్తించేందుకు సహకరించిన కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు, నాయకులకు, పట్టణ ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను సన్మానించిన రాజేష్ గౌడ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 26) :** టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను యువజన కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి రాజేష్ గౌడ్ సన్మానించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిల సమక్షంలో మహేష్ కుమార్ గౌడ్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువసేన రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ నియోజకవర్గ పండ్ల వ్యాపారుల సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. సంఘం గౌరవ అధ్యక్షుడు జంగయ్య, అధ్యక్షుడు వసీమ్, ఉపాధ్యక్షులు మతిన్, రాజశేఖర్, హరీష్, ప్రధాన కార్యదర్శి రహమత్ జానీ, కార్యదర్శులు నుస్రత్ హజీమ్, కోశాధికారి మహ్మద్ అశ్రఫ్, సలహా మండలి గఫూర్ జానీ పాల్గొన్నారు.

## పోరాట యోధుడికి పద్మశ్రీ

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మా**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 26) :** మందకృష్ణ మాదిగ సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న యోధుడని, గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న పోరాట యోధుడికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం గొప్ప విషయమని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మా మాదిగ ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణ కూడలిలో బాణాసంచా కాల్చి, డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ కులాల్లో ఎక్కువ రిజర్వేషన్లను అందులోని ఇతర కులాల వారే అనుభవిస్తున్నారని తెలుసుకొని, ఎస్సీలను వర్గీకరించాలని గత మూడు దశాబ్దాలుగా ఉద్యమాన్ని నడిపిస్తున్న నాయకుడు మందకృష్ణ అని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య శ్రీ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాల వెనక స్ఫూర్తి మంద కృష్ణ మాదిగ అని, దివ్యాంగులు, గుండె సంబంధిత వ్యాధులతో పోరాడుతున్న చిన్నారుల వైద్య చికిత్సల కోసం ఆందోళనలు నిర్వహించి ఈ పథకాలు ప్రభుత్వాలు అమలు చేసేలా చేయడంలో సఫలీకృతమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ మాదిగ, లింగం, కల్లెపల్లి బాల్‌రాజ్, మహేందర్, యాదయ్య, జంగయ్య, వేణు, శ్రీనివాస్, సుశీల, దళిత మోర్చా నాయకులు వెంకటేష్, జంగయ్య, కృష్ణ, అనంతయ్య, రమేష్, శేఖర్, కృష్ణ, శ్రీనివాస్, సురేష్, రాములు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడికి ఘనస్వాగతం

**కొత్తూర్, జనవరి 26, ప్రభాతవార్త :** టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్ నందిగామ మండలానికి ప్రజాపాలన కార్యక్రమం కోసం వస్తున్న సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటీలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఆదివారం ప్రజాపాలన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేయడానికి వస్తున్న టీపీసీసీ మహేష్‌గౌడ్‌కు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివశంకర్‌గౌడ్ పార్టీ యువకులు కార్యకర్తలతో కలిసి, పూలమాలలు వేసి సత్కారించారు.

## విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం

**నందిగామ జనవరి 26 ప్రభాతవార్త** సమాజ సేవలో.. మేము సైతం అంటూ నందిగామ మండలం మేక గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు సుక్య నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నేత మెక్కం రాజు ముదిరాజ్ లు మేక గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చదువులను ప్రోత్సహిస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని కాంగ్రెస్ నేత సుక్య నాయక్ విద్యార్థుల విహారయాత్రకు రూ.25 వేలు అందజేయడంతో పాటు ఆంగ్ల డిక్షనరీలు బహుకరించారు. అలాగే బిఆర్ఎస్ నేత మేకం రాజు ముదిరాజ్ పాఠశాలకు కంప్యూటర్ బహుకరించారు. విద్యార్థుల చదువులను ప్రోత్సహిస్తూ సేవలందిస్తున్న ఇరువురి నేతలను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ శాలువాలు వేసి సన్మానించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో నేటితో మరో నాలుగు పథకాలు అమలు



**మొయినాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఎన్నికల్లో ఇచ్చన హామీలను ప్రజా ప్రభుత్వం వచ్చి 13 నెలల్లో ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందని, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ పామెన భీమ్‌భరత్ అన్నారు, నాడు దేశానికి స్వాతంత్రం తెచ్చింది, నేడు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజాపాలనలో అమలు చేస్తున్నామని, రైతులకు, పేదలకు మంచి చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ ఎమీచేయాలో తెలియక పిచ్చికూతలు కుస్తున్నారని, బిఆర్ఎస్ అధికారంలో 10 సంవత్సరాలు ఉండి రైతు రుణమాఫి చేయలేదని, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఉన్న రేషన్ కార్డుల్లో పుట్టిన పిల్లలను జతచేయడానికి కూడ ఆప్షన్ ఇవ్వకుండా, మోసం చేసి ఇప్పుడు రైతుల పై కప్పుట ప్రేమలు వలకబోస్తున్నారని బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు, ఈ కార్యాక్రమంలో గౌరి సతీష్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, మండల అధ్యక్షుడు మానయ్య, సర్దానగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ మైపాల్ రెడ్డి, చిల్కూర్ మాజి సర్పంచుల్ భద్రప్ప, వెంకట్‌రెడ్డి, తోల్కట్ట బోళిగిద్ద సత్యనారాయణ, మేడిపల్లి ప్రవీణ్, శ్రీరామ్‌నగర్ మాజి ఎంపీటిసి మాధవరెడ్డి, జంగారెడ్డి, సినియర్ కాంగ్రెస్ నాయకులు దారెడ్డి క్రిష్ణరెడ్డి, సంజీవరెడ్డి, కాడిగళ్ల రాజు, కేబుల్‌రాజు, బిక్షపతి ముద్దిరాజ్ పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలను పంపిణీ



పథకాలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జవహర్‌నగర్ మున్సిపల్ మేయర్ శాంతి, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు శంకర్‌కుమార్, శ్రీధర్

**శామీర్‌పేట, జనవరి 26, ప్రభాతవార్త**

పొన్నాల్ గ్రామంలో పేదలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు శంకర్‌కుమార్, శ్రీధర్‌లు పాల్గొని పంపిణీ చేశారు. ఆదివాకం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను వారు అందజేశారు. పొన్నాల్ గ్రామానికి సంబంధించి రైతుభరోసా 434మందికి ఎకరాకు 12వేల రూపాయల చొప్పున 940ఎకరాలకు అందజేయటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు రెండు విడతలుగా కుటుంబానికి 12వేల రూపాయలు ఇవ్వటానికి 19మంది కూలీలకు మంజూరు చేసి పత్రాలను అందజేశారు. రేషన్‌కార్డులు పొన్నాల్ గ్రామానికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన కొత్తగ కార్డులు 114మందికి రేషన్‌కార్డులు అందజేయటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి పొన్నాల్ గ్రామంలో 80మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పత్రాలను వారు అందజేశారు. దీనికి ముందుగా సంక్షేమ పథకాల మంజూరు విషయంలో చాలా మంది పేదలకు సంక్షేమ పథకాలు అందలేదని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించటంతో కాంగ్రెస్ నాయకులు స్పందించి బిఆర్ఎస్ హయాంలో ఒక్క కొత్త రేషన్‌కార్డు కూడ ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు అనటంతో కొంత సేపు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య కొంత సేపు వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జవహర్‌నగర్ మేయర్ శాంతి, జిల్లా అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు శంకర్‌కుమార్, శ్రీధర్‌లు మాట్లాడుతూ అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి మంజూరు చేయటం జరిగిందని, ఎవరైనా తమ పేర్లు రాని వారు సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తులు చేసుకోవచ్చని పరిశీలించి విచారణ జరిపి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఈ పొన్నాల్ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ మమతాబాయి, ఎంపిఓ వినూత్న, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బి.సత్యనారాయణగౌడ్, పలువురు వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీస్‌లు

**బొంరాస్‌పేట్, జనవరి26, ప్రభాతవార్త :** పోలీస్‌లు బిఆర్ఎస్ ముఖ్యనాయకులను అరెస్టులు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన వారిలో బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్, మాజీ ఎంపిటీసి తిరుపతయ్య, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ కోఅప్షన్ జలీల్ ఉన్నారు. జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిందని సంతోషపడాలి లేక కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తున్న ఆక్రమ అరెస్టులను చూసి బాధపడాలో తెలియడంలేదన్నారు .సిఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట్ జిల్లా చంద్రవంచ గ్రామంలో పలుపథకాల ప్రారంభోత్సవంకు వస్తున్నారని బిఆర్ఎస్ నాయకులను తెల్లవారుజామున వారి ఇండ్ల దగ్గరకు వచ్చి అరెస్టులు చేయడం అవసరమా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా గణతంత్ర్య వేడుకల పండుగ జరుగుతుంటే తమనుమాత్రం అరెస్టులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బొంరాస్‌పేట్, జనవరి26, ప్రభాతవార్త :** 76వ గణతంత్ర్య దినోత్సవం వేడులను బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు, కార్యలయాలు, ప్రైవేట్ పాఠశాలలతోపాటు వివిధ పార్టీ కార్యలయాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా అవిష్కరణ అనంతరం విద్యార్థుల ఉపన్యాసలు, సంస్కృతిక కార్యక్రమాలను ఉపాధ్యాయులు నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన వారికి అతిథుల ద్వార బహుమతులను అందించి వారిని అభినందించారు. విద్యార్థులు భారతమాత, జాతీయ నాయకుల వేషధారణతో చూపరులను అకట్టుకున్నారు.

## సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలి

**షాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** డిజిటల్ యుగంలో విద్యార్థులు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎస్ జె ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ సర్వతేజ, మేలనీ పుల్లాలు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని ఆమనగల్ బాలికల గురుకుల పాఠశాలకు ఎస్ జె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 20 కంప్యూటర్లు, లేటరల్ సిస్టంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు సాంకేతిక విద్యను పెంపొందించాలని ఉద్దేశంతో కంప్యూటర్లను విరాళంగా ఇచ్చామన్నారు. వేగవంతమైన యుగంలో విద్యార్థులు తాజా నైపుణ్యాలను నేర్చుకుంటే జీవితంలో రాణిస్తారు అన్నారు. డిజిటల్ విద్య భవిష్యత్తును నిర్ణయించే విధంగా ఉంటుందని, విద్యార్థులు ఆ రంగంలో పట్టు సాధించాలని తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినోల, అధ్యాపక బృందం, విద్యార్థులు, ఇతరులు ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**తలకొండపల్లి జనవరి 26: ప్రభాతవార్త;** తలకొండపల్లి మండలంలోని అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు అందజేస్తామని సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద మంజూరైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేసే కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి నాగరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గట్ల కేశవరెడ్డి, దోకూరి ప్రభాకర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందజేస్తున్నట్లు వారు చెప్పుకొచ్చారూ. మొదటి విడతగా ఖానాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 157 మంది, రైతు భరోసా కింద 1033, నూతన రేషన్ కార్డులు 98, ఇందిరమ్మ భరోసా పథకం కింద 23 మందిని లబ్ధిదారులుగా గుర్తించి మంజూరైన ప్రొసీడింగ్స్ ను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగరత్నం, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, తాసిల్దార్ నాగార్జున, వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి, డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, ఎంపీ ఓ రఘు, మాజీ ప్రజా ప్రతినిధులు వెంకట్రాంరెడ్డి, శంకర్ నాయక్, యాదయ్య, గణేష్, నరసింహ, రమేష్, రమేష్ యాదవ్, వెంకటయ్య, రాజేందర్ నాయక్, తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత.... ఏది నీకు నివాళి


**షాద్ నగర్ ముఖ్య కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని మరిచిన నేతలు ఒక పూలదండ సహితం వేయలేని వైనం**




**షాద్ నగర్ రూరల్, జనవరి 26, (ప్రభాత వార్త) :** భారత రాజ్యాంగాన్ని పురస్కరించుకొని దేశమంతటా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా షాద్ నగర్ లో సైతం అంగరంగ వైభవంగా వేడుకలను చేసుకుంటున్నారు... ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణ త్యాగం, దేశ భవిష్యత్తు కోసం కృషిచేసిన మహనీయులను స్మరించుకోవడం మన ఆనవాయితీ... గణతంత్ర వేడుకల్లో భాగంగా స్మరించుకోవాల్సిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని షాద్ నగర్ నేతలు మరిచారు. షాద్నగర్ ముఖ్య కూడలి లో ఉన్న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అటు నాయకులు, ఇటు ప్రజా సంఘాలు కనీసం ఒక పూలదండ కూడా వేయలేకపోవడం, ఆయనకు నివాళులు అర్పించకపోవడం బాధాకరమైన విషయం.. రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడా ఏది నీకు నివాళి అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయులను స్మరించుకోవడం అంటే అవసరాలను బట్టి దండలు వెయ్యడం కాదు... ఇలాంటి గొప్ప వేడుకల్లో ఆ మహనీయుల గొప్పతనం నలుగురికి, రేపటి భవితకు తెలిసే విధంగా నివాళులు అర్పించడం నిజమైన దేశభక్తి. ఏది ఏమైనా మహనీయులను స్మరించుకోవడం మన విధి. మహనీయుడిని మరిచిన నేతలు అనే అంశం బయటకు రావడంతో తరువాత మొక్కుబడిగా కొంత మంది నేతలు అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇదే పని ఉదయం చేసి ఉంటే చాలా బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్**




సంక్షేమ పథకాలు పంపిణీ చేసిన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న అధికారులు, నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 26, ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్య స్థాపనకు పేదలకు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు ఇక ముందు కూడ అందుతాయని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో నాలుగు రకాల సంక్షేమ పథకాలను లబ్దిదారులకు మంజూరు పత్రాలను చైర్మన్ బి.నర్సింలుయాదవ్ అందజేశారు. కేశవరం గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 160మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూలీలకు 11మందికి, రైలుభరోసా 514మంది రైతులకు, కొత్త రేషన్‌కార్డులు 43మందికి, కార్డులో చేర్పులు, మార్పులు సవరణలు 74మందికి మంజూరు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగ ఆరు గ్యారంటీలను అమలు చేయటానికి చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సిఇఓ నీరజ, మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, ఎంపిడిఓ వత్సలదేవి, ఎంపిఓ మంగతాయారు, కాంగ్రెస్ నాయకులు జి.హన్మంత్‌రెడ్డి, జి.మహేందర్‌రెడ్డి, డి.వెంకటేశ, వంగ లక్ష్మారెడ్డి, నర్సింలు, శశిధర్‌రెడ్డి, పలువురు అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోటీ 65 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 26, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లో దాదాపు ఒక కోటీ 65 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు చైర్మన్ కొండల్ రెడ్డి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, నారాపల్లి, ఇస్మాయిల్ ఖాన్‌గూడలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 17 వ వార్డులో 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, మూడో వార్డులో 35 లక్షలతో వైకుంఠధామం అభివృద్ధి, 11 వ వార్డులోఎస్టీ వైకుంఠధామం, భూగర్భడ్రైనేజీ నిర్మాణం, 5 వ వార్డులో భూగర్భడ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం, ఇస్మాయిల్ ఖాన్‌గూడలో 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణపనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, నర్రీ ధనలక్ష్మి, సిహెచ్. రాజశేఖర్, నల్లవెల్లి లక్ష్మీశేఖర్, సుధాలక్ష్మి నాయకులు అబ్బవతి నర్సింహ, చిన్న నర్సింహులు గౌడ్, కేఎం. రెడ్డి, జితేందర్, కొంతం శంకర్ రెడ్డి, గొంగళ్ల బాలేశ్ కురుమపాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు

**కేశంపేట 26 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు అర్హులైన అందరికీ అందుతాయని మండల ప్రత్యేక అధికారి రాజారత్నం అన్నారు. ఆదివారం కేశంపేట మండల పరిధిలోని పోమల్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లాంఛనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారత్నం మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేందుకు అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. రైతు భరోసా ద్వారా వ్యవసాయానికి పనికిరాని భూములకు తప్ప వ్యవసాయం చేస్తున్న ప్రతి గుంటకు డబ్బులు అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంలో 2023 సంవత్సరంలో 20 రోజులు పనికి ఆహార పథకంలో పనిచేసి భూమిలేని కూలీలకు మాత్రమే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతుండేవారిని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తామన్నారు. రేషన్ కార్డులు లేకపోవడంతో గతంలో ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని గ్రామస్తులు అన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ద్వారా అందుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో కొత్త రేషన్ కార్డులు 92 ఇందిరమ్మ ఇల్లు 66 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 5 రైతు భరోసా ద్వారా 1215 మందికి రెండు కోట్ల 15 లక్షల 41వేల రూపాయల ఖాతాలో పడనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆజం అలీ, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీ ఓ కిష్టయ్య, మండల వ్యవసాయ అధికారిని శిరీష మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, నాయకులు బిసాకర్ణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పర్వతాలు, రాజేందర్ రెడ్డి, రాములు, ఇందిరమ్మ గ్రామ కమిటీ నెంబర్లు కృష్ణయ్య, శ్రీనివాస్, ముత్యాల రెడ్డి, బాలమణి, చంద్రయ్య, పర్వతాలు, గ్రామ కార్యదర్శి ధనుంజయ మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**షాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఈ ప్రక్రియను ప్రభుత్వం నిరంతరాయంగా కొనసాగిస్తుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఫీసరి సురేందర్ రెడ్డిలు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో ఆదివారం మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, ఏవో వెంకటేశం తదితరులతో కలిసి ప్రజా పాలన, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేదకు అందేలా చేసేందుకే ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రజల ముందే జరిగేలా చర్యలు తీసుకుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో లేఅవుట్లు, వ్యవసాయానికి పనికిరాని భూములకు, రోడ్లకు రైతుబంధు పథకం ద్వారా డబ్బులు వృధా చేశారని తెలిపారు. ఇలాంటి వృధా ఖర్చులు తగ్గించేందుకే, వ్యవసాయం చేసే రైతుకు సాయం అందించేందుకే ఈ ప్రభుత్వం వ్యవసాయం చేసే భూమికే రైతు భరోసా ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అలాగే భూమిలేని, ఉపాధి హామీ కూలీ పనులు చేసుకునే నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ. 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీ సైతం ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో చేపట్టిందని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి వెంకటరమణ, డిప్యూటీ తహసిల్దార్ మధు, ఎంపీఓ శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఏపీఓ వీరా సింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దూర్ మల్లేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అశ్వక్ అలీ, మాజీ ఎంపీటీసీలు గోపాల్, మల్లేష్, కుమ్మరి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నర్సింలు, చెన్నయ్య, నాయకులు బంద మహేందర్, ఆంజనేయులు, కాజమీయా, రాఘవేందర్, సుభాష్, శ్రీరామ్ రెడ్డి, బందయ్య, కుమ్మరి వేణు, శ్రీను సెట్, మాధవరెడ్డి, మాణిక్యం, రవీందర్ రెడ్డి, జంగయ్య, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హైతాబాద్ గ్రామ వైకుంఠధామంలో బోరు బావి ఏర్పాటు

**షాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** వైకుంఠధామంలో మోలిక వసతుల ఏర్పాటు కోసం బోరుబావిని సొంత ఖర్చులతో తవ్వించినట్లు గ్రామస్తులు తెలిపారు. మండల పరిధిలోని హైతాబాద్ గ్రామ వైకుంఠధామంలో ఆదివారం గ్రామానికి చెందిన నాయకులు చాంద్ పాషా, వడ్ల ఆచారి, తమ్మలి రాజులు సొంత ఖర్చులతో బోరుబావిని తవ్వించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామం అభివృద్ధి కోసం శక్తి మేర పాటుపడతామన్నారు. గ్రామస్తులు సైతం గ్రామంలో మోలిక వసతుల ఏర్పాటుకు అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుధా యాదయ్య, శేఖర్, గోపాల్, రాజు గౌడ్, దర్శన్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## భూ ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**శంకర్ పల్లి, జనవరి 26, ప్రభాతవార్త:** గిరిజనుల భూములను అక్రమంగా లాక్కున్న వారికి వత్తాసు పలుకుతున్న విక్రమ్ రెడ్డి పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. గత 16 రోజులుగా కొండకల్ తాండ గిరిజనవాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను సిపిఐ నేతలు పి సుధీర్, గోపాల్ రెడ్డి సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల భూములను అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్న అపర్ణ కంపెనీపై చర్యలు తీసుకోవాలన్నారు. పేద ప్రజలకు గిరిజనులకు భూములను అన్యాకాంతంగా లాక్కోవడం ప్రభుత్వానికి మంచిది కాదని అఖిలపక్ష కమిట జరుగుతున్న శిబిరంలో వారు పాల్గొన్నారు ఆక్రమాలు పాలపడుతున్న అపర్ణ కంపెనీ వారికి సాయపడుతున్న విక్రమ్ రెడ్డి గారి పైన తక్షణమే విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దీక్షల్లో ఉన్న చందు నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, దున్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో గ్రామసభలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం

**బొంరాస్‌పేట్, జనవరి26, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ప్రత్యేక అధికారి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి అధ్వర్యంలో ఆదివారం తహసీల్దార్ పద్మవతి గ్రామసభను నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. గ్రామసభలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు, భరోస వంటి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించడం జరిగిందన్నారు. గ్రామసభలో 305మందికి రైతుభరోస, 46 మందిలో కొత్తగా రేషన్‌కార్డులు, 101మందికి ఇందిరమ్మ ఇండ్లు, 22మందికి ఇందిరమ్మ ఆత్మీయభరోస పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు పిఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, ఎంపిడిఓ వెంకన్‌గౌడ్, ఆర్ఐ శిరిష, ఎంపిఓ, రెవెన్యూ, వ్యవసాయ, ఎంపిడిఓ పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీలు అమలు చేశాం

**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి**

**కొందరు జనవరి 26. ప్రభాతవార్త :** ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని షాద్నగర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ఏ. సులోచన కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆమె ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమ పార్టీ అని రైతు సాగు పెట్టుబడి కోసం ఎకరాకు సంవత్సరానికి 12000 ఇస్తున్నామని అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడద్దని, అందరికీ రైతు భరోసా అందుతుందన్నారు. రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజుల హామీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసామన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికిఅండగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే.రమేష్ కుమార్, ఎంపీడీవో లక్ష్మి అనురాధ, వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏపీవో నర్సింగరావు, ఏపీఎం జయమాలిని, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి లాలయ్య, డిప్యూటీ తాసిల్దార్ రాకేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివకుమార్ తాజా మాజీ సర్పంచ్ షరీఫా జహంగీరు వివిధ పార్టీల నాయకులు మల్లేష్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, సయ్యద్ సాదిక్, మైపాల్ రెడ్డి, సయ్యద్, రాములు గౌడ్, చేవెళ్ల కృష్ణయ్య, భోరిగ నరేందర్, జిల్లెల్ల ప్రసాద్, శీలం వేణుగోపాల్, వీరాపురం వెంకటయ్య, బోరిగ యాదయ్య, రైతులు, ప్రజలు పాలుగోన్నారు.

## నాలుగు పథకాలు ప్రారంభం

**కడ్తాల్, జనవరి 26,:** రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు పథకాలను ఆదివారం కడ్తాల్ మండలం కోంద్రుగని బోడు తండా గ్రామంలో అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి దేవి, ఎంపిడిఓ సుజాత తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తా మని వారు అన్నారు, అనంతరం లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అం దజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గుదురు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష లు బిచ్చ నాయక్, వేంకటేశ్, నరేష్ నాయక్, శేఖర్ గౌడ్, జంగిర్ అలీ, మండల అదికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక

**తలకొండపల్లి జనవరి 26: ప్రభాతవార్త;** తలకొండపల్లి మండలం లో నూతనంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు ఎన్నిక చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ మాదిగ తెలిపారు. తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా చోటి రాము మాదిగ, అధికార ప్రతినిధి గంజాయి కుమార్, ఉపాధ్యక్షులుగా చోటి శ్రీను, కొండగళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా చోటి శేఖర్ కోశాధికారిగా బాలరాజ్ ఎం వై ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చోటి శ్రీశైలం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జోగు రమేష్, విజయ్ మాదిగ, బండగల చందు నరసింహ కిరణ్ మహేష్ తతలున్నారు.

**చుక్కాపూర్‌లో..** చుక్కాపూర్ లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కాలూరి నరేష్ , అధికార ప్రతినిధిగా విజయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా శీను రాజు ప్రధాన ప్రజాదయస్య కాలువ కృష్ణ కోశాధికారి వీరేష్ కార్యదర్శులు కృష్ణ, కర్నూల్ కృష్ణ, మెసేజ్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొప్పు శివ మాదిగ, ఉపాధ్యక్షులుగా కాలూరు శివ, తోపాటు మరికొంత కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా కోజ్జంకి యాదయ్య ఎన్నిక



**చేవెళ్ళ, జనవరి 26, ప్రభాతవార్త** చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా కోజ్జంకి యాదయ్య ఎకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షుడు మారయ్య, చేవెళ్ల నియోజకర్గం ఇంచార్జి క్యాసారం శంకర్‌రావు మాదిగలు తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడుగా పోట్ట దయాకర్ మాదిగ, కార్యదర్శిగా సిద్ది రాజు మాదిగ, సహాయ కార్యదర్శిగా ఎడ్డిముత్తి వెంకటేష్, కోశాధికారిగా సిద్ది బాలక్రిష్ణ, గ్రామ అధికార ప్రతినిధిగా చిన్నెంకి శ్రీనివాస్, సలహదారులుగా ఎడ్డిముత్తి బుచ్చయ్య, చిన్నెంకి జగన్నాథం, చెగూరి వెంకటయ్య, ఎడ్డిముత్తి శ్రీనివాస్, కందవాడ మాణిక్యం, కోజ్జంకి మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పోట్ట వెంకటేష్, జి.మహేందర్, కె.మల్లేష్, సామ్‌సన్, శ్రీనివాస్, వెంకటయ్య, యాదయ్య, కె.సుదర్శన్, కె.సత్యనారాయణ, ప్రకాష్, వెంకట్, ఎ.శివ, ఎ.అశోక్, జి.శివ, సి.బాల్‌రాజ్, ఎ.సాయి, నవీన్, అబిలాష్, సి.మహేందర్, సి.సురేస్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ మచ్చలేని మహా ఉద్యమ కారుడు

**-చేవెళ్ల గ్రామ అధికార ప్రతినిధిగా చిన్నెంకి శ్రీనివాస్ మాదిగ**

**చేవెళ్ళ, జనవరి 26, ప్రభాతవార్త** పద్మశ్రీ ఆవార్డు గ్రహిత మంద క్రిష్ణా మాదిగ మచ్చలేని మహ ఉద్యమ కారుడని, కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ఆవార్డుతో సత్కరించడం మాదిగ జాతీని సత్కరించడమేనని చేవెళ్ల గ్రామ అధికార ప్రతినిధిగా చిన్నెంకి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఏమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణామాదిగ కులం, మతంతో సంబందం లేకుండా ఉద్యమాలు చేశారని, రాజీకీయ పదవులపై అశలేని ఉద్యమకారుడిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె పల్లెలో మువ్వన్నెల జెండా ఎగిరింది

**షాద్ నగర్ రూరల్, జనవరి 26, (ప్రభాత వార్త) :** జెండా పండగను పురస్కరించుకొని పల్లె పల్లెలో... వాడ వాడల్లో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే వివిధ పాఠశాలలల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వీధుల ముఖ్యకూడలీల్లో, ప్రతి పల్లెలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో చిన్నారులు దేశం కోసం పోరాడిన మహనీయుల వేశషాధారణలు వేసి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవి ఆధ్వర్యంలో గణతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలందరితో కలిసి జెండాను ఎగరవేసి మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులైన మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీ రాణి, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, తదితర మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని వారి ఆశయాలకు అనుకూలంగా జీవించడం, వారి బాటలో నడిచి ప్రతి పౌరుడు తమ యొక్క కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వహించినప్పుడే అదే ఆ స్వాతంత్ర సమరయోధులకు మనమిచ్చేటువంటి అసలు సిసలైన జోహార్లు అని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన మల్లికార్జున శర్మ మల్లేష్ వెంకటరమణ శేఖర్ ఎక్స్ సర్పంచ్ జయశ్రీ చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

